NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2011

# TELUGU FIRST ADDITIONAL LANGUAGE: PAPER I

Time: 2 hours | 80 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This paper consists of 9 pages. Please check that your paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer ALL the questions.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2011

# 1 వ భాగము

## ప్రశ్న - 1

**ఈ క్రింది ఇచ్చిన కథను చదివి అర్థగ్రహించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి:**

# బాలుని తీర్పు

పూర్వము హారూన్ ఉల్ రషీద్ అను ఖలీఫాగా బగ్దాదు పట్టణము రాజధానిగా రాజ్యమును పాలించుచుండెను. ఆయన న్యాయము తప్పని పరిపాలకుడు అని కీర్తికెక్కెను. ఎంతకష్టమైన తగువు వచ్చినను ఆయన న్యాయముగ దానిని తీర్చును అని ప్రజలు అందరును నమ్ముచుండిరి. ఒకనాడు ఆయనకూడ తీర్పుచెప్పలేని ఒక తగువు విచారణ చేయవలసివచ్చెను.

బగ్దాదు పట్టణములో కాసిము, కరీము అను ఇద్దరు మిత్రులు ఉండిరి. ఒకనాడు కాసిము దూరదేశమున వర్తకము చేయపోవుచు, ఒక జాడీని కరీముచేతికి దాచమని ఇచ్చెను. మిత్రుడు వెళ్ళిన కొంత కాలమునకు కరీము అతని జాడీలో ఏమి ఉన్నదో అని చూచెను. పైన ఒక వరుస ఆలివు ఆకులు ఉన్నవి. వాటిక్రింద బంగారు నాణెములు పోసివున్నవి. వాటిని చూడగానే అపహరించవలెనని అతనికి చెడ్డ తలపు పుట్టెను. అందుండి కొన్ని నాణెములను తీసికొని ఆ వరుసనుకూడ తన దొడ్డిలోని ఆలివుచెట్టు ఆకులతో నింపి, మీది ఆకుల వరుసను ఎప్పటిఅట్లే ఉంచెను.

ఆరునెలలకు కాసిము తిరిగివచ్చి, మిత్రునివద్దనుండి తన జాడీని తీసికొనిపోయెను. ఇంటికిపోయిచూడగా జాడీలో కొన్ని నాణెములు తక్కువాయెను. అంతట అతడు ఖలీఫావద్ద కరీముపై సొమ్ము అపహరించిన నేరము ఆరోపించెను. కరీము తన స్నేహితుడు పోవునప్పుడు జాడీలో ఏమి ఉన్నది చెప్పలేదనియు, తాను దానిని తీసికొనినట్లే తిరిగి ఇచ్చితిని అనియు వాదించెను.

ఖలీఫాకు ఆ ఇద్దరిలో ఎవరిది నిజమో తెలియకుండెను. అందువలన మరుసటినాడు తీర్పుచెప్పెదను అని జాడీని భద్రపరచి వారిని పంపివేసెను. ఆ తగువువార్త పట్టణము అంతటను వ్యాపించెను. ఆబాల గోపాలమును ఆ తగవును గురించియే చెప్పుకొనసాగిరి.

రాత్రులందు మారువేషముతో తిరిగి ప్రజల కష్టసుఖములు తెలిసికొనుట హారూన్ఉల్‌రషీదుకు అలవాటు. ఆ అలవాటుచొప్పున ఆనాటి రాత్రికూడ తిరుగసాగెను.

ఒక మైదానములో కొందరు పిల్లలు వెన్నెలలో ఆడుకొనుచుండిరి. కాసిము, కరీముల తగవే వారి ఆట. ఒక పిల్లవాడు రాతి బండపై కూర్చుండి న్యాయాధికారిగా నటించుచుండెను. కాసిము, కరీము అను పేర్లు పెట్టుకొని. ఇరువురు పిల్లలు అతనిఎదుట నిలచిరి. బాల న్యాయాధికారి జాడీనుంచి పై వరుసలోని కొన్ని ఆకులను తీసినట్లు నటించి ఇట్లనెను.

''ఇవిగో ఈ ఆలివ్ ఆకులు ఆరునెలలనాటివి. వీటిని నమలి రుచి ఎట్లున్నదో తెల్పుడు,'' అని ఆ ఇరువురు పిల్లలకు ఇచ్చినట్లు నటించెను. వారును నమలినట్లు నటించి, ''పాతరుచి కలిగిఉన్నవి,'' అని జవాబు చెప్పిరి. పిమ్మట మరికొన్ని ఆకులు ఇచ్చినట్లు నటించి, ''ఇవి జాడీలో తరువాత పెట్టిన ఆకులు. వీటి రుచి ఎట్లున్నదో తెల్పుడు,'' అనెను. పిల్లలు మరల ఆకులు నమలినట్లు నటించి ''వీటి రుచి మొదటి ఆకుల రుచివలె పాతగలేదు,'' అని తెల్పిరి.

అంతట ఆ బాలుడు ఇట్లు తీర్పుచెప్పను. ''ఇప్పుడు స్పష్టము అయినది. తన చేతికి జా[illegible] కొన్నినాళ్ళకు కరీము జాడీతెరచి చూచెను. ఆలివ్ ఆకులక్రింద ఉన్న నాణెములలో కొన్నిటిని అపహరించెను. వాటి వరుసకు కొత్త ఆలివ్ ఆకులను నింపి, పైన పాత ఆకులను పెట్టి జాడీని కాసిము వచ్చిన పిమ్మట ఇచ్చివేసెను. అందువలన కరీము దొంగ. అతడు దొంగిలించిన బంగారమునకు రెట్టింపు అతడు కాసిమునకు ఇచ్చుకొనవలెను.''



ఖలీఫా ఈ ఆట అంతయు చూచుచు అక్కడనే నిలచిఉండెను. ఈ తీర్పు చెప్పుటలో బాలుడు చూపిన తెలివికి ఆయనకు ఆశ్చర్యమును ఆనందమును కలిగెను.

మరునాడు తానును ఆ బాల న్యాయాధిపతి పద్ధతిలోనే కాసిము, కరీముల తగువు విచారించి తీర్పు చెప్పెను. కరీము తన తప్పును ఒప్పుకొని రెట్టింపు ధనము ఇచ్చి శిక్ష అనుభవించెను.

IEB Copyright © 2011

1.1 ఈ క్రింది పదములకు అర్థములు ఆంగ్లములో వ్రాయండి:

1.1.1 అపహరించు (2)

1.1.2 విచారణ (2)

1.1.3 నటించుట (2)

1.1.4 వాదించు (2)

1.1.5 మారు వేషము (2)

1.2 ఈ క్రింది ప్రశ్నలకు జవాబు వ్రాయండి:

1.2.1 ఈ కథలో రాజు పేరు మరియు ఆయన ఏ దేశానికి రాజు? (2)

1.2.2 ఎవరు, ఎవరికి జాడీ దాయమని ఇచ్చెను? (2)

1.2.3 జాడీలో ఏమి ఉన్నాయి? (2)

1.2.4 కాసిము తిరిగి వచ్చి ఏమి చేసెను? (2)

1.2.5 మైదానములో పిల్లవాడు ఏమి తీర్పు ఇచ్చెను? (2)

1.3 ఈ క్రింది ఇచ్చిన పదములకు వ్యాతిరేక పదములు వ్రాయండి:

1.3.1 కష్టము ______________________ (2)

1.3.2 స్నేహితుడు ______________________ (2)

1.3.3 న్యాయము ______________________ (2)

1.3.4 రుచి ______________________ (2)

1.3.5 దుఃఖము ______________________ (2)

**[30]**

## ప్రశ్న 2

ఈ క్రింది వ్యాసమును చదివి ¼ వంతు చిన్నదిగా చేసి మీ సొంత మాటలలో వ్రాయండి :

# అన్నదమ్ములు

ఒకసారి గాంధీజీ ఒక బడికి వెళ్ళారు. ఆయన్ని చూడగానే పిల్లలకు ఏనుగు ఎక్కినంత ఆనందం కల్గింది. ఆయన పేరు చాలాసార్లు విన్నారే కాని, ఆయన్ని వాళ్ళు ఎప్పుడూ చూడలేదు. గాంధీజీ తమ బడికి వస్తున్నారనే సంతోషంతో ఆ రోజు పిల్లలంతా ఉన్నంతలో చక్కగా ముస్తాబయి వచ్చారు.

ఒక పిల్లవాడు కొత్తచొక్కా, కొత్త లాగు వేసుకొని వచ్చాడు. టోపీకూడా పెట్టుకొన్నాడు. అతడి తలిదండ్రులు ధనవంతులు కనుక అతడు వేసికొన్న దుస్తులు ఖరీదైనవి. ఆ దుస్తుల్లో అతడు ధగధగా మెరిసిపోతున్నాడు.

ఆ అబ్బాయికి కూడా గాంధీజీ అంటే ఎంతో గౌరవం. కాని ఆయన వేషం అతడికి నచ్చలేదు. మోకాళ్ళు దిగని ఆ కొల్లాయి ఏమిటి ? పైన మరో చిన్న గుడ్డ ? ఇవేనా గాంధీజీ దుస్తులు! అని ఆ అబ్బాయి ఆశ్చర్యపోయాడు. తనలా ఆయన ఎందుకు ఖరీదైన చొక్కా వేసుకోలేదు ? అని ప్రశ్నించుకొన్నాడు తనలో.



ఉండబట్టలేక ఆ అబ్బాయి గాంధీజీని అడిగాడు. 'మీరెందుకు చొక్కా వేసికోరు ?' అని. అంతటితో ఊరుకోలేదు. 'మీరు కనుక ఊఁ అంటే మా అమ్మని అడిగి మీకో మంచి చొక్కా తెచ్చిపెడతాను' అన్నాడు.

ఈ మాటలు విని అందరూ భయపడ్డారు. గాంధీజీకి ఏమన్నా కోపం వస్తుందేమోనని ఉపాధ్యాయులూ భయపడ్డారు. గాంధీజీ చిరునవ్వు నవ్వారు. 'తప్పకుండా నేను మంచి చొక్కా తొడుక్కుంటాను. అయితే నేనొక్కణ్ణే కాదు. నాకు కోట్ల సంఖ్యలో అన్నదమ్ములున్నారు. మరి మీ అమ్మగారు మాకందరికీ తలా ఒక చొక్కా ఇవ్వగలుగుతారా ?' అని అన్నారు.

గాంధీజీకి ఇంతమంది అన్నదమ్ములా అనుకొని ఆ అబ్బాయి ఆశ్చర్యపోయాడు. బాలలూ ! మీరూ ఆశ్చర్యపోతారా ? కొందరికైనా వస్త్రాలు సమకూరుస్తారా ? ఆలోచించండి.

(శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ గారి రచన)

('అంతా ఒక్కటే'-బాలల అకాడమీవారి ప్రచురణ)

**[10]**

IEB Copyright © 2011

## ప్రశ్న 3

### వ్యాకరణము

సరి అయిన జవాబులు వ్రాయండి :

3.1 ఖాళీలను సరి అయిన హల్లులతో పూరించండి :

క గ 3.1.1 జ (1)

3.1.2 డ త ద న (1)

ప 3.1.3 మ (1)

య ర 3.1.4 (1)

వ స ష 3.1.5 (1)

3.2 ఈ క్రింది అక్షరములకు ఒత్తులు వ్రాయండి :

3.2.1 క ______________________ (1)

3.2.2 చ ______________________ (1)

3.2.3 ర ______________________ (1)

3.2.4 ల ______________________ (1)

3.2.5 స ______________________ (1)

3.3 క్రియలు: కాలములు

3.3.1 వర్తమాన కాలము

ఉదా: He is singing.

ఆయన పాడుతున్నాడు

(a) I am singing. ______________________ (2)

(b) You are singing. ______________________ (2)

(c) We are washing. ______________________ (2)

3.3.2 భవిష్యత్ కాలము

ఉదా: She will cook.

ఆమె వంట చేస్తాది.

(a) I will cook. ______________________ (2)

(b) They will cook. ______________________ (2)

(c) He will go. ______________________ (2)

3.4 క్రింది ఖాళీలను బ్రాకెట్లులోని పదాలలో సరైన దానితో నింపండి :

3.4.1 ఆకాశంలో ప్రతి రాత్రీ మనకెన్నో ______________________ కనిపిస్తాయి. [సూర్యుడు , నక్షత్రాలు] (2)

3.4.2 నేను పరీక్ష ______________________ [వ్రాశాను, చూస్తాను] (2)

3.4.3 ఆ నదిలో ______________________ బాగా ఉన్నాయి. [చాపలు , చేపలు] (2)

3.4.4 చెట్లు ______________________ ఇస్తాయి [పళ్ళు , పండ్లు] (2)

3.5 సంధులు

క్రింది ఇచ్చిన పదములను ఒక పదముగా వ్రాయండి :

ఉదా : జగత్ + హితము = జగితము

3.5.1 గర్వము + అంధుడు ______________________ (1)

3.5.2 ఆదరము + అభిమానము ______________________ (1)

3.5.3 అనా + ఆరోగ్యము ______________________ (1)

3.5.4 లోను + అవుతాయి ______________________ (1)

3.5.5 వనమహ + ఉత్సవములు ______________________ (1)

IEB Copyright © 2011

3.6 సరి అయిన క్రియ పదాలలో ఖాళీలను పూరించండి :

3.6.1 నేను శుక్ర వారము డర్బన్‌కు ____________________ (వెళ్ళు). (1)

3.6.2 సీత బాగా నాట్యం ____________________ (చేయు). (1)

3.6.3 నేను నవంబర్‌లో పరిక్ష ____________________ (వ్రాయు). (1)

3.6.4 నాన్నగారు ఇంకా మెలకువగా ____________________ (ఉండు). (1)

3.6.5 నేను టి. వి. ____________________ (చూచు) (1)

**[40]**

**Total: 80 marks**

IEB Copyright © 2011